తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 213
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం 15-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



# కాంగ్రెస్ లోకి జితేందర్ రెడ్డి..?

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14:**
మాజీ ఎంపీ, సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. హైదరాబాద్ లోని జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఉన్నారు. పార్టీలో చేరేందుకు జితేందర్ రెడ్డి అంగీకరించారు. బీజేపీలో మహబూబ్ నగర్ టిక్కెట్ ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణకు బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. ఆయన ఓడిపోయారు. ఈ క్రమంలో ఎంపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించుకున్నారు. వరుసగా రెండో సారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. చర్చలు కొలిక్కి రావడంతోనే రేవంత్ రెడ్డి.. జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆహ్వానించారని భావిస్తున్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి లేరు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే , నాగర్ కర్నూలు నేత మర్రి జనార్ధన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపారు. ప్రత్యామ్నాయంగా జితేందర్ రెడ్డిని ఒప్పించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ తరపున శంభీపూర్ రాజు పోటీ చేయనున్నారు. జితేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయితే.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా పోరు సాగే అవకాశం ఉంది.

# మల్లారెడ్డి కాంగ్రెస్ ...వయా శివకుమార్



2లో

మల్లారెడ్డి , ఆయన కుమారుడు బెంగళూరు వెళ్లి డీకే శివకుమార్ ను కలిశారు. ఈ ఫోటో బయటకు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడింది. ఆయనకు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు ఇతర వ్యాపారాలు, ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కేసులు కూడా నమోదవుతున్నాయి. మూడు రోజుల కిందట తమ కాలేజీ కోసం ప్రభుత్వ భూమి ఆక్రమించి నిర్మించిన రోడ్డును అధికారులు తొలగించారు. తర్వాత మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి చెరువును ఆక్రమించి కట్టిన ఇంజినరింగ్ కాలేజీ భవనాలను కూలగొట్టారు.మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో ఉన్న రాజకీయ వైరం, గతంలో రేవంత్ రెడ్డిపై ఘాటైన పదజాలంతో వ్యాఖ్యలు చేయడంతో మల్లారెడ్డిని కాంగ్రెస్లో చేర్చుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు.

# అంతా వాళ్లే చేశారు

విచారణలో ప్రణీత్ రావు



**జయభేరి, హైదరాబాద్, మార్చి 14:**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను అలా చేశానని.. ఆ డేటాను కూడా ధ్వంసం చేశానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో

...మిగతాది 2 లో



## ఇది తొలి అడుగు..

ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనలో తొలి అడుగు ఇది. లక్ష మంది మహిళల సాక్షిగా మాట ఇచ్చాను. ఆడబిడ్డల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడానికి హైదరాబాద్ నడిబొడ్డున శిల్పారామంలో 100 స్టాల్స్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చాను. అందుకే స్వయంగా బాధ్యత తీసుకుని ఇవ్వాళ శిల్పారామంలో స్టాల్స్ సందర్శించాను. అతి త్వరలో 119 స్టాల్స్ లో ఆడబిడ్డలు తమ ఉత్పత్తులను అమ్మకానికి పెట్టుకునే సౌలభ్యం రాబోతోంది. మహిళా స్వయం సహాయక సంఘాల అభ్యున్నతిలో ఇది తొలి అడుగు మాత్రమే.



# జమిలీ రిపోర్ట్

**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 14:**
ఒకే దేశం ఒకే ఎన్నికపై రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఓ రిపోర్ట్ తయారు చేసింది. ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సమర్పించారు. రామ్నాథ్ కోవింద్తో సహా కమిటీ సభ్యులు ఆమెని కలిసి ఈ నివేదికని అందజేశారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక అంశాల్ని ఇందులో పొందుపరిచారు. జమిలి ఎన్నికలు నిర్వహణపై కమిటీ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ కమిటీ ప్రతిపాదించింది. మొత్తం 18,626 పేజీల ఈ రిపోర్ట్ని ఎంతో మంది నిపుణుల అభిప్రాయాలు సేకరించి తయారు చేశారు. దాదాపు 191 రోజుల పాటు కసరత్తు చేశారు. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన కేంద్రం కోవింత్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. "పార్టీల సలహాలు, నిపుణుల అభిప్రాయాలు సేకరించాం. ఎంతో మేధోమథనం చేసిన తరవాత కమిటీ సభ్యులంతా జమిలి ఎన్నికల నిర్వహణను ప్రతిపాదించింది. ఏకగ్రీవంగా ఇందుకు ఆమోదం తెలిపింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు వస్తాయి "జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలో Article 324A ని చేర్చాలని

...మిగతాది 2 లో

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఇన్విజిలేటర్లు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో సమీక్ష

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి, మార్చ్ 14:**
ఈ నెల 18 వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు నిర్బహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. పరీక్షలు ఉదయం.9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రానలకు అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధించిన అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. 20 పరీక్షా కేంద్రాలకు గాను 20 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 200 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించనున్నారని చెప్పారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వర తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

...మిగతాది 2 లో



# కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం

**జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 14:**
కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా సుఖ్బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్లను నియమించారు. హైపవర్డ్ కమిటీ ఈ ఇద్దరినీ కమిషనర్లుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్కి చెందిన సుఖ్బీర్ సింగ్ సంధుని ఎంపిక చేసినట్టు అధీర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అరుణ్ గోయల్, అనూప్ చంద్ర పాండే రాజీనామాతో కమిషనర్ల పోస్టు ఖాళీ అయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషనర్ల నియామకానికి కేంద్రం ప్రత్యేకంగా ఓ ప్యానెల్ని నియమించింది. ఈ ప్యానెల్లో కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధురి కూడా ఉన్నారు. ఆయనే అధికారికంగా ఈ కమిషనర్ల పేర్లని ప్రకటించారు. "కేరళకి చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్కి చెందిన సుఖ్బీర్ సింగ్ సంధుని ఎన్నికల కమిషనర్లుగా నియమించాం" వెల్లడించారు. నిజానికి మార్చి 15వ తేదీన సాయంత్రం 6 గంటలకు సెలెక్షన్ కమిటీ సమావేశమవ్వాల్సి ఉంది. కానీ...ఈ భేటీని రీషెడ్యూల్ చేశారు. ప్రధాని నేతృత్వంలో సమావేశం జరిగింది. కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఐదుగురి పేర్లని ప్రతిపాదించింది. వీళ్లలో ఇద్దరి పేర్లని సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. మరి కొద్ది రోజుల్లో లోక్సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకుచీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్కి ఈ ఇద్దరు కమిషనర్లు పూర్తి

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మల్లారెడ్డి కాంగ్రెస్.. వయా శివకుమార్

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్లో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో వారు సమావేశం అయ్యారు. అయితే ఆయనను పార్టీలో చేర్చుకునేందుకు రేవంత్ రెడ్డి అంగీకరించలేదని తెలుస్తోంది. దీంతో డీకే శివకుమార్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. మల్లారెడ్డి, ఆయన కుమారుడు బెంగళూరు వెళ్లి డీకే శివకుమార్ ను కలిశారు. ఈ ఫోటో బయటకు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడింది. ఆయనకు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు ఇతర వ్యాపారాలు, ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కేసులు కూడా నమోదవుతున్నాయి. మూడు రోజుల కిందట తమ కాలేజీ కోసం ప్రభుత్వ భూమి ఆక్రమించి నిర్మించిన రోడ్డును అధికారులు తొలగించారు. తర్వాత మల్లారెడ్డి అల్లురు మర్రి రాజశేఖర్ రెడ్డి చెరువును ఆక్రమించి కట్టిన ఇంజినరింగ్ కాలేజీ భవనాలను కూలగొట్టారు.మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో ఉన్న రాజకీయ వైరం, గతంలో రేవంత్ రెడ్డిపై ఘాటైన పదజాలంతో వ్యాఖ్యలు చేయడంతో మల్లారెడ్డిని కాంగ్రెస్లో చేర్చుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు. అయితే మల్లారెడ్డి కర్నాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ కీలక నేతతో రాయబారం నడిపానని కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు అంగీకరించారని ఆయన చెబుతూ వస్తున్నారు. గతంలో ఎంపీగా, మంత్రిగా మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాను తన గుప్పిట్లో పెట్టుకొని భూములను కారు చౌకగా తన పేరిట, అనుచరుల పేరిట కొనుగోలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్తలు వస్తుండటంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మల్లారెడ్డి వైఖరి నచ్చకనే గత ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి కాంగ్రెస్లో చేరారు. మొన్నటి ఎన్నికలలో పోటీ చేసిన కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్గౌడ్ మల్లారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మల్లారెడ్డి పార్టీలో చేరడమే కాంగ్రెస్ తరపున తన కుమారుడు భద్రారెడ్డిని మల్కాజిగిరి నుంచి నిలబెడతానని అంటున్నట్లుగా తెలుస్తోంది.

## జమిలీ రిపోర్ట్

కమిటీ ప్రతిపాదించింది. ఈ అధికరణని చేర్చడం ద్వారా పంచాయతీ ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలు ఒకేసారి నిర్వహించేందుకు వీలవుతుందని వెల్లడించింది. లోక్సభ,అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని సూచించింది. మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలు పూర్తైన 100 రోజుల్లోగా లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించింది. రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే ఉన్నారు. హంగ్ వచ్చినప్పుడు లేదా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడూ ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ప్రతిపాదించింది. ఎన్నేళ్లు మిగిలి ఉంటే అన్నేళ్ల పాటు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్నికలు ప్పకుండా నిర్వహించాలని తేల్చి చెప్పింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకు వీలుగా లోక్సభ, అసెంబ్లీ, స్థానిక ఎన్నికలకు ఒకటే ఫొటో ఐడెంటిటీ కార్డ్ ఉండాల్సిన ప్రాధాన్యతని వివరించింది. కొద్ది రోజులుగా ఈ కోవింద్ కమిటీ రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతోంది. రాజ్యాంగ నిపుణులతో పాటు మాజీ ఎన్నికల సంఘ కమిషనర్లు, ఎన్నికల సంఘంతో చర్చలు నిర్వహించింది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై అభిప్రాయాలు సేకరించింది.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం

స్థాయిలో సహకరించనున్నారు. అయితే...ఈ ప్రకటన చేసిన తరవాత అధిర్ రంజన్ చౌధురి మోదీ సర్కార్పై మండి పడ్డారు. సెలెక్షన్ కమిటీ నుంచి చీఫ్ జస్టిస్ని తొలగించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆయన స్థానంలో కేంద్రమంత్రిని తీసుకోవడంపై విమర్శలు గుప్పించారు. సెలక్షన్ కమిటీ CJI ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. కమిటీలో ఎక్కువగా అధికార పార్టీకి చెందిన వాళ్లే ఉన్నారని, వాళ్లు అనుకున్నదే చెల్లుతుందని అన్నారు. సుఖ్బీర్ సింగ్ సంధు గతంలో ఉత్తరాఖండ్ చీఫ్సెక్రటరీగా పని చేశారు. NHAIకి ఛైర్మన్గానూ బాధ్యతలు నిర్వర్తించారు. జ్ఞానేశ్ కుమార్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెక్రటరీగా పని చేశారు. "ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం మా పార్టీ తరపున 212 పేర్లను ప్రతిపాదించాం. ఈ లిస్ట్ని షార్ట్లిస్ట్ చేయాలని అడిగారు. కానీ ఆ అవకాశం ఇవ్వనేలేదు. నిన్న రాత్రికి ఢిల్లీకి వచ్చాను. ఇవాళ మధ్యాహ్నం మీటింగ్ పెట్టారు. ఒక్కరోజులో అంత మంది పేర్లని పరిశీలించి ఎలా ఎంపిక చేయగలను. మీటింగ్కి సరిగ్గా పది నిముషాల ముందు ఆరుగురు పేర్లని ఇచ్చారు. అందులో ఇద్దరిని ఎంపిక చేయమన్నారు. అది ఎలా కుదురుతుంది" అధిర్ రంజన్ చౌధురి, కాంగ్రెస్ సీనియర్ నేత

## పదవ తరగతి పరీక్షలు..

పరీక్షకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా క్లోజ్డ్ వాహనాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేనందున నిశిత పరిశీలన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్ లను, విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనింతించాలని చెప్పారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ఫోన్లను అనుమతించడం వల్ల ఫోటో తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ముందస్తు ఏర్పాట్లు పరిశీలన తర్వాత ఇన్విజిలేటర్ ధ్రువీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. బెంచీలు,ఫ్యాన్లు,లైట్లు అందుబాటులో ఉంచాలని ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని చిన్న, పెద్ద సమస్య అయినా సంబంధిత గ్రూపులో పోస్ట్ చేయాలని ప్రతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు బస్సులు ఏర్పాటుచేసి పరీక్షలు రాసే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహణలో ఇన్విజిలేటర్లు సీ.ఎస్ లయొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనదని సి.ఎస్ లు మినిట్ టూ మినిట్స్ లాక్ బుక్కు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ లు ఏ.ఎం.ఓ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష తొలగాలి

## మహిళల ఆర్థిక ప్రగతి మెరుగుపడాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఆర్థిక ప్రగతి మెరుగుపడాలి అనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సభలో కోటి మందిని కోటీశ్వరులుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అంటూ చేసిన ప్రసంగం ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న మహిళలందరినీ మహాలక్ష్మిలుగా చూడాలన్న సీఎం సంకల్పం చాలా గొప్పదని మహిళలందరూ సీఎం చెప్పిన మాటలకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుండ బద్దలు కొట్టినట్టుగా కాగ్ నివేదిక ఏం తేల్చింది? 2009లో వచ్చిన నిర్భయ చట్టం ఏం చెప్పింది? జస్టిస్ వర్మ బెంచ్ ఏమని తీర్మానం చేసింది? ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చిన 1000 కోట్లు ఏమవుతున్నాయని కాగ్ నివేదిక తేల్చింది!? ఇలాంటి ఎన్నో విషయాలపై 'జయభేరి' సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణ ఒక్కసారి చదవండి...



**జయభేరి, హైదరాబాద్ :**

మహిళల ఆర్థిక ప్రగతికి నాంది పలకాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి మాటలను సజీవంగా నిలపాలంటే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఎలాంటి విధివిధానాలను అమలుపరచాలి? ఆచరణాత్మకంగా ప్రణాళికలు ఎలా తయారు చేసుకోవాలి? అనే విషయంపై పూర్తి అవగాహన తీసుకురావడమే నా ఆర్టికల్ యొక్క ప్రధాన ఉద్దేశం. నిజానికి 2009 నిర్భయ చట్టం తర్వాత తీర్పునిచ్చిన జస్టిస్ వర్మ బెంచ్ విప్లవాత్మకమైన తీర్పును వెలువరించింది. రాష్ట్రంలో మహిళలు హింసలకు లోనవ్వకుండా ఆర్థిక ప్రగతి సాధించేందుకు వాళ్లకు చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళా సాధికారతను సాధించుకునే దిశగాకేంద్ర ద్వారా 1000 కోట్లు ప్రతి సంవత్సరం అందించేలాగున జస్టిస్ వర్మ బెంచ్ తీర్మానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకున్న తర్వాత 10 ఏళ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మహిళలను ఏ రంగాల్లో అభివృద్ధి పరిచారో తెలియదు కానీ ఏడాదికి వచ్చిన 1000 కోట్లు ఏం చేయాలో తెలియక తిరిగి రిటర్న్ పంపించినట్టుగా కాగ్ నివేదిక కుండ బద్దలు కొట్టింది. అంటే గత ప్రభుత్వం చేసిన మహిళల అభివృద్ధి శూన్యమని చెప్పకనే ప్రజలకు అర్థమవుతుంది. ఈ విషయం ఎంతమందికి తెలుసు. అలాగే మహిళల అభివృద్ధి సాధికారత ఆర్థిక స్వావలంబన ఆలోచన విధానం డ్వాక్రా మహిళల మధ్య కుల వివక్షత ఇలాంటి ఎన్నో విషయాలపై జయభేరి కౌంటర్ లో తెలిపే ప్రయత్నం చేస్తున్నాను.

అట్టడుగు వర్గాల మహిళలకు గ్రామీణ ప్రాంతంలో నివసించే మహాలక్ష్మి లను వారిని సగౌరవంగా హుందాగా ఆత్మగౌరవంతో బ్రతికేలాగా చేయడమే నిజమైన ఆర్థిక ప్రగతి అని చెప్పుకోవచ్చు. నిజానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకి ఎన్నో స్కిల్స్ ఉండే అవకాశాలు ఉన్నాయి. నిజానికి వారు అన్ని రంగాల్లో ఏ పని దొరికితే ఆ పనికి వెళ్లి బ్రతికే జీవన విధానంలో ఎన్నో ఆలోచనలకు పదును పెట్టే అవకాశం ఉంటుంది. అలాంటి మహిళలు హుందాగా ఆత్మగౌరవంతో స్వయం శక్తి తో బ్రతకడానికి గత ప్రభుత్వాలు మహిళలకు ఎలాంటి సహాయ సహకారాలు అందివ్వకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "మహాలక్ష్మి స్వశక్తి" అనే పేరుతో స్వయం సహాయక బృందాల మహిళలతో మాట్లాడే ప్రయత్నం చేసి మహిళల మన్ననలను పొందుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో మహాలక్ష్మి లను కోటి మందిని చేయడం అనేది కాకుండా మహిళలందరికీ రాష్ట్రంలో నివసిస్తున్న గ్రామీణ మధ్య తరగతి దిగువ తరగతి పట్టణ నగర ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలకు ఆత్మగౌరవంతో బ్రతికేలాగున వారికి ఆర్థిక స్వావలంబన కలిగించే విధంగా చేయడం అభినందనీయమని చెప్పాలి.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సీఎం గా తాను వ్యవహరించే విధానంలో ఒక విజన్ తో గతంలో స్వయం సహాయక బృందాలు పనిచేశాయి. ఉదాహరణకు డ్వాక్రా సమ భావన ఇలాంటి ఎన్నో స్వయం సహాయక బృందాలు బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని ప్రతి నెల 10వ తేదీన కచ్చితంగా కట్టే వాళ్లు. నిజానికి కేంద్రంలో బ్యాంకుల నుంచి కొన్ని వందల కోట్ల రూపాయలను తీసుకున్న కార్పొరేట్ గద్దలు బ్యాంకులకు పంగనామం పెట్టి దేశం నుండి పారిపోయిన వాళ్లకు ఈ దేశాన్ని పరిపాలించే పాలకులు వారికి పెద్దపీటను వేస్తూ వారి తప్పును కప్పిపుచ్చుతూ వ్యవహరిస్తున్నారు ఇది వేరే విషయం. కానీ బ్యాంకు నుంచి అప్పు తీసుకున్న మహిళల డ్వాక్రా గ్రూపు గాని ఇలాంటి ఎన్నో స్వయం సహాయక బృందాలు కలిసికట్టుగా కులాలకు అతీతంగా అన్ని కులాల వాళ్ళు ఒకే గుంపుగా ఏర్పడి ఒకరికొకరు కష్టసుఖాలను తెలుసుకొని వారికి సహాయపడుతూ ప్రతి నెల 10వ తేదీన బ్యాంకుకు ఈఎంఐ ని కడుతూ వచ్చేవాళ్లు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మహిళల స్వయం సహాయక గ్రూపులకు బ్యాంకు నుంచి ఇవ్వడమే కాకుండా వారు దాచుకున్న సొమ్మును కూడా వడ్డీ కట్టకుండా బ్యాంకు ఇచ్చిన అప్పుకు వడ్డీ కడుతూ డిపాజిట్ పేరుతో లక్షల రూపాయలను బ్యాంకు డిపాజిట్ గా పెట్టుకుంటూ మహిళల గ్రూపులను సతాయించిన దాఖలాలు లేకపోలేదు.

కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 రోజులలో నాలుగు పథకాలను ప్రవేశపెట్టిన మహిళలను ఆర్థిక ప్రగతిని సాధించేందుకు అన్ని రంగాల్లో వారికి ఆర్థిక స్వావలంబన కలిగించడానికి మహాలక్ష్మి స్వయం శక్తి పేరుతో వారికి స్వయం సహాయక బృందాలకు ఆర్థిక స్వేచ్ఛను కలిగించడం ఇది అభినందనీయమని చెప్పాలి.

గతంలో పెళ్లయిన వారు ఒక గుంపుగా ఏర్పడి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా ఉంటూ చేసుకునే వెలుసుబాటను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో కల్పించకపోయినా ఇప్పటి కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం 18 సంవత్సరాలు నిండిన వారికి గ్రూపుల్లో మెంబర్లుగా చేస్తూ వారికి ఆర్థిక స్వలంపన కలిగించే విధంగా బ్యాంకుల నుండి లోన్స్ ఇప్పించే ప్రయత్నానికి ప్రభుత్వం నియమ నిబంధనలను సడలించాలి. అలాగే డిపాజిట్ పెట్టుకునే విధానాన్ని పూర్తిగా తీసేయాలి గతంలో పావుల వడ్డీ రుణాలు ఇస్తామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పిన ఇచ్చిన దాఖలాలు ఎక్కడ లేవు.ఇలా చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వంలో మహిళ అభివృద్ధికి మహిళ ఆర్థిక స్వాలంబనకు గత ప్రభుత్వం చేసింది శూన్యం అనే చెప్పాలి.

ఇక మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే విషయంలో చాలావరకు గతంలో కుల వివక్షత లేకుండా ఉన్న రోజులను చూసాం. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత బీసీ అంటూ కులాలవారీగా మహిళా గ్రూపులు ఏర్పడి ఎవరికి వారే ఏమన్నా తీరే అన్న విధంగా కుల వివక్షను పెంచి పోషించింది గత ప్రభుత్వం. దీని పూర్తిగా తీసేస్తూ బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించే విధి విధానాల్లో సడలింపు చేయాలి మహిళల గ్రూపులకు డిపాజిట్ పెట్టుకుని డబ్బులు ఇచ్చే పద్ధతిని పూర్తిగా మార్చేసేయాలని మహిళా గ్రూపు పెద్దలు అభిప్రాయ పడుతున్నారు.

ఇక బ్యాంకు నుంచి రుణాలు పొందిన వాళ్లు కచ్చితంగా వారి యొక్క నైపుణ్యానికి తగిన విధంగా యంత్ర పరికరాలను కొనుగోలు చేసి ఉత్పత్తులను చేసుకొనే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలి. అలా ఉత్పత్తి చేసిన వాటిని హైదరాబాదులోనే కాకుండా ప్రతి ఒక్క జిల్లాలో ఆయా నగరాల్లో పట్టణాల్లో పల్లెల్లో గ్రామీణ మహిళలు తయారుచేసినటువంటి ప్రతి వస్తువును తక్కువ ధరకు అమ్మే విధంగా ప్రభుత్వం వారికి సహాయ సహకారాలు అందించాలి. అలాగే మానవ జీవన విధానంలో ప్రైవేటు ఉత్పత్తిదారులు చేసే అడ్వర్టైజ్మెంట్కు మనం బానిస అయిపోయి ఫలానా బ్రాండ్ అయితే బాగుంటుంది అనే ఆలోచనకు అలవాటు పడ్డాం. ఆ ఆలోచనను పూర్తిగా తీసివేస్తూ గ్రామీణ మహిళలు వారి ఆలోచన విధానం నైపుణ్యానికి పదును పెట్టి ఉత్పత్తి చేసిన వాటిని మనం బ్రాండ్ నేమ్ చూడకుండా వాటి క్వాలిటీని చూసి మనం వాటిని విక్రయించే పనిలో నిమగ్నం అవ్వాలి. అలాగే ప్రభుత్వం గతంలో ఆప్కో చేనేత వస్త్రానికి ప్రభుత్వం బ్రాండ్ ను కల్పించి ఎలా అయితే మార్కెటింగ్ చేసి అధిక లాభాలను తెచ్చిపెట్టిందో అలాగే మహిళలు కుట్టుమిషన్ ద్వారా నేతల ద్వారా అనేక విధాలు అయినటువంటి కళాకృతులను తయారు చేసిన మహిళ శిరోమణులు వంటల్లో గాని పిండివంటల్లో గాని పచ్చళ్ళు తయారు చేయడంలో గాని ఇలాంటి ఎన్నో ఉత్పత్తులకు ప్రభుత్వమే ఒక బ్రాండ్ ను క్రియేట్ చేసి వాటిని మార్కెట్ చేసే విధంగా ప్రసారమాధ్యమాల్లో వచ్చేట్టుగా చూడడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని మహిళా సంఘాలకు ప్రభుత్వం అటు మీడియా సహాయం చేసినప్పుడే మహిళలకు ఆర్థిక స్వావలంబన ఆత్మ గౌరవం రెండు దక్కుతాయి.

సమాజంలో కొన్ని పెద్ద సంస్థలు మహిళా శక్తిని తక్కువగా చూస్తూ వాటి బ్రాండ్లను పేర్లు పెట్టుకుంటూ చేస్తూ అనేక లాభాలను గడిస్తున్న గ్రామీణ మహిళా శక్తికి ఏది కూడా సాటి రాదనే విధంగా ప్రభుత్వం గ్రామీణ మహిళలు తయారు చేసినటువంటి ఉత్పత్తులకు ప్రభుత్వమే చొరవ తీసుకొని ఉత్పత్తులను అక్కడే అమ్మే విధంగా ఒక బ్రాండ్ ను క్రియేట్ చేసి దాదాపు వస్తువులను అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలి కానీ ఐఐటి ఐఐఎం టెక్నికల్ ద్వారా మార్కెటింగ్ చేస్తామని చెప్పి తప్పించుకోవడం అది సాధ్యం కాని పని.

ఎందుకంటే మహిళలు తలుచుకుంటే సాధించలేనిది కానిది అంటూ ఏమీ ఉండదు వారి మెదడుకు పదులు పెడితే అనేక రకాలైనటువంటి కళాకృతులు తిండి వంటల దగ్గర నుంచి కళాకృతులు గృహోపకరణాల వస్తువులు తయారు చేసే విధానంలో గాని క్వాలిటీని వేర్ ఇస్ వేసుకుంటే ప్రైవేట్ సంస్థల కంటే గ్రామీణ మహిళలు తయారుచేసినవే ఎక్కువగా వాలిటి ఉంటాయి అనేది నగ్న సత్యం. ఇలా స్వయం సహాయక సమృద్ధి గ్రూపులను ఏర్పాటు చేసి వారికి బ్యాంకు నుంచి రుణాలు ఇచ్చే విషయంలో కొంత వెలుసుబాటును కల్పించి డిపాజిట్ పెట్టుకునే విధి విధానాన్ని తీసేసి మహిళలకు ఉపయోగపడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన విధానం ఆచరణాత్మకంగా ఉండేలా చూడాలి.

అలాగే కాదు నివేదిక ప్రకారం జస్టిస్ వర్మ బెంచ్ నిర్భయ కేసులో వెలుబడిన తీర్పును అనుగుణంగా ప్రతి సంవత్సరం నిధులను ప్రభుత్వం ఖర్చు చేయలేక తిరిగి పంపిస్తున్నట్టుగా వచ్చిన కాగు నివేదిక సారాంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిగణలోకి తీసుకొని మహిళలకు వారి మీద అన్యాయాలు అఘాయిత్యాలు అరాచకాలు హింసాత్మకమైన చర్యలు జరగకుండా వారిని ఆర్థిక ప్రగతిని సాధించేందుకు అన్ని విధాల ఆదుకోవడానికి ఈ నిధులు ఉపయోగించుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ ఆలోచించాలి.

మార్కెటింగ్ విధి విధానాల్లో సమూలమైన మార్పులను తీసుకువచ్చి ఎక్కడికక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామం ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి తాలూకా పరిధిలో మార్కెటింగ్ చేసే విధంగా సకల సదుపాయాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నగరంలో పట్టణాల్లో సిటీలలో కాలనీలలో అపార్ట్మెంట్లలో అమ్మే విధంగా మహిళలు తయారుచేసినటువంటి కళాత్మకమైన వంటల నుంచి డెకరేషన్స్ వరకు తయారుచేసిన ఉత్పత్తులను తక్కువ ధరకు క్వాలిటీని చూసి వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం మార్కెటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయాలి. మహిళలను కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం కాకుండా ప్రతి మహిళను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం పనిగా పెట్టుకుని ప్రభుత్వం ఆ దిశగా పనిచేయాలి..



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## అంతా వాళ్లే చేశారు





ఆయన్ను మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాలని ప్రత్యేక టీం భావిస్తోంది. 'అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశా. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశాను. కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశాను. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశాను. సెల్ ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశా.' అని ప్రణీత్ రావు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం చంచల్ గూడ జైలులో 14 రోజుల రిమాండ్ లో ఉన్న ప్రణీత్ రావును మరోసారి విచారించేందుకు ప్రత్యేక అధికారుల బృందం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన్ను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు విచారణలో వెల్లడించిన అధికారులను విచారించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఎస్ఐబీలోని ఎస్వోటీ ఆపరేషన్ హెడ్గా ఉన్న సమయంలో డీఎస్పీ ప్రణీత్రావు రాజకీయ నాయకులు, ఎన్జీవోలు, పౌర హక్కుల నేతలతో పాటు మావోయిస్టులు, ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ అసెంబ్లీ ఫలితాల రోజు రాత్రి 9 గటల సమయంలో ఆయన లాగర్ రూమ్కు వెళ్లి హార్డ్ డిస్క్లతోపాటు డాక్యుమెంట్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఎస్వోటీ లాగర్ రూమ్ సీసీ కెమెరాలను ఆఫ్ చేయించారు. దాంతో ఆయన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ల ట్యాప్ చేశారని ఆరోపణలకు పట్టు చిక్కినట్లయింది. లాగర్ రూమ్లో ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చేసి వెళ్లిపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకుని దర్యాప్తు చేపట్టింది. కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు మార్చి 12న రాత్రి సిరిసిల్ల జిల్లాలోని ఆయన నివాసంలోనే ఆయన్ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఆయన్ని హైదరాబాద్కు తరలించారు.ఫోన్ల ట్యాపింగ్కు సంబంధించి ప్రభుత్వం కీలక ఆధారాలను సేకరించిన అనంతరం చర్యలకు సిద్ధమైంది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు పాత్రపై ఆధారాలు సేకరించిన తరువాతే అరెస్ట్ చేశామని పోలీసులు స్పష్టం చేశారు. ఎస్ఐబీ లాగర్ రూమ్లో హార్డ్ డిస్క్ల ధ్వంసం చేసి, ఆ తరువాత నుంచి ప్రణీత్రావు పక్కా ప్లాన్తో వ్యవహరించినట్టు పోలీసులు చెబుతున్నారు. గడిచిన నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో డీసీఆర్బీలో రిపోర్ట్ చేసిన ఆయన.. అక్కడ జాయిన్ అయిన రెండు రోజులకే సిక్ లీవ్ పెట్టారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కీలక ఆధారాలు లభ్యం కావడంతో ప్రణీత్ రావును డీఐజీ రవి గుప్త సస్పెండ్ చేశారు. సస్పెన్షన్కు వారం రోజులు ముందు నుంచే డీసీఆర్బీకి ప్రణీత్ రావు వెళ్ల లేదని సమాచారం. సిరిసిల్ల హెడ్క్వార్టర్ విడిచి వెళ్లరాదని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్టు తేలింది

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు

జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ... విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. ఈ ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థికి మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా క్రమశిక్షణతో మెలగాలి, మీ తల్లిదండ్రులు కన్న కలలు నెరవేర్చాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం మా వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు, విద్యావాలంటీర్లకు గౌరవ వేతనం అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.










# థీమ్ పార్క్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే బండారి

జయభేరి, ఉప్పల్ :

మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదమైన థీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అత్యంత సుందరంగా తయారవుతున్న థీమ్ పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొన్ని సూచనలు చేస్తూ, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు శేఖర్, లోకేష్, శ్రావణి, GHMC అధికారులు DE రూపా, AE శ్రవంతి, వాటర్ బోర్డ్ అధికారులు DGM సతీష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్యూబిక్ మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూర వజ్రష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, వంగేటి ప్రభాకర్,కవిడ కుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

జయభేరి, మేడిపల్లి



# నీటి ఎద్దడికి ముందస్తు చర్యలు


జయభేరి, మేడ్చల్ :

వేసవికాలంలో నీటిఎద్దది ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్.మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ నీటి సరఫరా సిబ్బందితో వెంకట్రామయ్య కాలనీ, టీచర్స్ కాలనీ, వికార్ సెక్షన్, రాఘవేంద్ర కాలనీ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో నీటి సరఫరా కోసం బిగించిన 9 ఎలక్ట్రానిక్ మోటారులు జప్తు చేశామని నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా కోసం ఎలక్ట్రానిక్ మోటారులు బిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంచి నీటిని వృధా కానివ్వకండి

- నీటి సమస్య ఎక్కడ వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు 9505987252
- దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్

జయభేరి, ఇల్లందు :




వేసవికాలంలో నీటి సమస్య రాకూడదని మున్సిపల్ ఆఫీస్ నందు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు. పట్టణ ప్రజలకు వేసవికాలంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సూచనల మేరకు ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టిన ఇల్లందు పురపాలక సంఘం. అందులో భాగంగానే గురువారం ఇల్లందు మున్సిపల్ ఆఫీస్ నందు అధికారులు, సిబ్బంది తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరి ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వేసవికాలంలో సైతం ప్రతిరోజు నీళ్లు ఇచ్చేందుకు కసరత్తులు ముమ్మరం చేశామన్నారు. పట్టణ ప్రజలు ఎవరూ కూడా నీటిని వృధా చేయొద్దని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎక్కడ నీటి సమస్య వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 9505987252 కాల్ చేసి సమస్యను తెలపాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ డిఈ నవీన్, మేనేజర్ అంకుల్ షావలి, ఏఈ కుమార్ స్వామి, కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, మొగిలి లక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సీసీ రోడ్డు ను ప్రారంభించిన ఎంపీటీసీ నాగరాజు



జయభేరి, మార్చి 14:

మూడు చింతల పల్లి మండల కేంద్రం లో ఒకటవ వార్డ్ లో ఎంపీటీసీ నిధులతో దాదాపు 3 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ను గురువారం గ్రామ ఎంపీటీసీ నగరాజు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి మాజీ సర్పంచ్ జాం రవి, డిప్యూటీ తహశీల్దార్ నగజ్యోతి, యాదగిరి, రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

# దాసరి నెమలిపురిలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



జయభేరి, డిండి :

దాసరినెమలిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఛైర్మెన్ గంగిడి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణం, శుక్రవారం వ్రతం, శని వారం రథోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలు సుఖ, శాంతులతో మెలగాలని, మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగిడి వెంకట్ రెడ్డి, గంగిడి కొండల్ రెడ్డి, గంగిడి నరేందర్ రెడ్డి, పల్లా ప్రభాకర్ రెడ్డి, రాంచంద్రం, నర్సింహారావు, రాంరెడ్డి, శ్రీను, ఎండి.ఉస్మాన్, బాలయ్య, సిద్దయ్య, ఈశ్వరయ్య, అరవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి

జయభేరి, కాప్రా :



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మెయిన్ రోడ్డులో రూట్స్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి వ్యక్తికి అందమైన పళ్లు, పళ్లవరస ఎంతో ముఖ్యం అని, కొందరు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం మూలం పండ్లు పాడైపోవడం, పుచ్చిపోవడం జరుగుతుందనీ, సరైన సమయంలో చికిత్స చేయించుకోవాలని, ముఖ్యంగా యువత పాన్, తంబాకు, గుట్కాలు తిని పళ్లను పాడుచేసుకుంటుంటారనీ అన్నారు. అలాంటి వారికి డెంటల్ ఆసుపత్రులు ఎంతో దోహదపడతాయి. అలాగే పుట్టుకతో వచ్చే ఇబ్బందులు కూడా సరిచేసుకోవాలంటే డెంటల్ ఆసుపత్రులు చాలా అవసరమని అన్నారు. వివిధ అనారోగ్య సమస్యల వల్ల ఎదురయ్యే దంత సమస్యలకు డెంటల్ ఆసుపత్రులు అవసరం అని స్థానికంగా ఉన్న ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఏర్పాటు చేసిన డాక్టర్లు అబెద్ అలీ కి ఎమ్మెల్యే, కార్పొరేటర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. అబెద్ అలీ మాట్లాడుతూ.. తమ ఆసుపత్రిలో రూట్ కెనాల్ ట్రీట్మెంట్, డెంటల్ ఇన్ప్లాంట్, ఎక్ట్రాక్షన్, సర్జికల్ ఎక్ట్రాక్షన్, ఫ్లామ్ సర్వీసెస్, బ్లీచింగ్, కాస్మిటిక్ డెంటిస్ట్రీ, బ్రేసిస్, ఆలిగ్నేర్, రీస్టోరేషన్, డెంటల్ ఫిల్లింగ్, టూత్ జెవెల్ సదుపాయాలు, చికిత్సలు చేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, చిన్న, గుమ్మడి జంపాల్ రెడ్డి, బోయిని శంకర్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల సమావేశం




జయభేరి, మేడ్చల్ :

కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ పట్టణంలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హల్ లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షత గ్రామ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రోటాకల్ పరించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇతర పార్టీలకు చెందిన ఎంత ముఖ్య నాయకుడైన ప్రోటాకల్ పాటించి పార్టీలో చేరాలని సూచించారు.అలా కాకుండా పార్టీలో చేరితే కాంగ్రెస్ కార్యకర్తగా పరిగణించబోమన్నారు.


# మకు న్యాయం చేయండి.. పెద్ది పాండురంగా

- జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి నుండి మాకు మా కుటుంబానికి ప్రాణహాని ఉంది
- నీకు దిక్కున చోట చెప్పుకో.... జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి

జయభేరి, మార్చి 14 :



శామీర్ పేట్ మండల తుర్కపల్లి గ్రామం సర్వేనెంబర్ 206 లో గల భూమిని పెద్ది శ్రీనివాస్ , పెద్ది పాండురంగ 1996 లో కొనుగోలు చేశారు. అయితే ఎన్ని రోజులు ఆ స్థలం ఖాళీగా ఉండటంతో ఆ భూమిలో నుండే వెనకాల ఉన్న భూములకు రాకపోకలు జరిగాయి. ఇప్పుడు వారి భూమిని వారు సదును చేసుకుంటుండగా గ్రామ మాజీ సర్పంచ్ జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి వచ్చి దౌర్జన్యంగా ఈ భూమి మీది కాదు అంటూ దుర్భాషలాడుతూ వారి అనుచరులతో వారిపై దాడికి పాల్పడ్డాడు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే ఇప్పుడు మాదే అధికారం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితులు తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన ఇంతవరకు ఇలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి నుండి మాకు మా కుటుంబానికి హాని ఉందని బాధితులు అంటున్నారు. మాకు పోలీసుల నుండి ఇలాంటి న్యాయం జరగలేదు అందుకని మీడియాను ఆశ్రయించాము అని అన్నారు.



# బాలుడి అదృశ్యం



జయభేరి, మేడ్చల్:

ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని చెందిన అమిత్ కుమార్ (14), తల్లిదండ్రులతో కలిసి పది రోజుల క్రితం మేడ్చల్ కు వచ్చాడు. గురువారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిన అమిత్ కుమార్ ఇంటికి రాలేదు దింతో తల్లిదండ్రులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోటోలోని బాలుడు ఎవరికైనా కనబడితే 9490617160 నెంబర్ కు సమాచారం ఇవ్వగలరని సూచించారు.

# మల్కాజిగిరిలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

- గిర్మాపూర్ లో ఈటల కు మద్దతుగా కోడలు క్షమిత ఇంటింటి ప్రచారం

✍ **జయభేరి, మేడ్చల్ :**

తన పాలనతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని ఆయన నాయకత్వంలో కేంద్రంలో బిజెపి హ్యాట్రిక్ కొట్టనుందాని మాజీ మంత్రి ఈటల రాజేందర్ కోడలు క్షమిత అన్నారు. గురువారం మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిదిలోని గిర్మాపూర్ లో స్థానిక కౌన్సిలర్ లావణ్య హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈటల కోడలు క్షమిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భారతదేశానికి గత పది సంవత్సరాలుగా స్వచ్ఛమైన భద్రతతో కూడిన పాలనను అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా దేశవ్యాప్తంగా మరోసారి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని, తెలంగాణ రాష్ట్రం నుండి మల్కాజిగిరి ఎంపిగా తెలంగాణ ఉద్యమ కారుడు, బలహీన వర్గాల నేత, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ గెలుపు తథ్యం అన్నారు. ఈటల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని క్షమిత తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, ప్రధాన కార్య దర్శి జాకట ప్రేమ్ దాస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, చీర్ల సత్యనారాయణ, జానమ్మొల్ల శ్రీనివాస్ రెడ్డి, బండి బిక్షపతి ఎల్ఐసి చారి, అనిల్ రెడ్డి, నాగరాజు గౌడ్, రామారం శేకర్ రెడ్డి, బండి బాబు గౌడ్, పళ్ళబాయి శ్రీనివాస్ రెడ్డి, గౌరుకంటి బిక్షపతి, మురళి, యువ నాయకులు విష్ణు గౌడ్, శ్రిపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, రాగం ఆనంద్, వంశిదర్ రెడ్డి, మహిళా నాయకురాల్లు కొండం పద్మ, అనిత, అరుంధతి, సునీత, ప్రమీల, శ్వేత, పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.





# కార్పొరేషన్ల ఏర్పాటు స్వాగతిస్తున్నాం

✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**



మంత్రి మండలి సమావేశం లో బీసీ కులాలకు 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆర్థికంగా వెనకబడిన బీసీలకు, మాదిగ, మాదిగ ఉప కులాల, మాల, మాల ఉప కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం సంతోషం అని అందుకు మంత్రి మండలిని అభినందిస్తున్నామని అన్నారు. గిరిజనుల కోసం మూడు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాదు వాటికి చైర్మన్ లని బీసీ కార్పొరేషన్లకు బీసీలను, ఎస్సీ కార్పొరేషన్ లకు ఎస్సీలను, ఎస్టీ కార్పొరేషన్ లకు ఎస్టీలను నియామకం చేస్తే బాగుంటుంది. బీసీ కులాలకు రెడ్డిల నో, రావులను చైర్మన్ లను చేస్తే వాళ్లకు తగిన ప్రాధాన్యత ఇచ్చినట్టు ఉండదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాదు వాటికి తగిన నిధులను సమకూర్చాలని, బడుగు బలహీన వర్గాల ప్రభుత్వంగా ఉండాలని ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కుల గణన చేపట్టి బీసీలకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. దాంట్లో బీసీలకు సబ్ కోటా పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ఈ సందర్భంగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ కులాల్లో వెనకబడిన చాలా కులాలు ఉన్నాయనీ, వాటికి కార్పొరేషన్లు అవసరం ఎంతైనా ఉందనీ, వారికి ప్రాధాన్యత కల్పించి వారికి కూడా కార్పొరేషన్లను ఏర్పాటు చేయవలసిందిగా మేము కోరుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే వారికి తగిన వనరులను సమకూర్చాలని చెప్పి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. గత ప్రభుత్వంలో ఎంబీసీ కార్పొరేషన్ 1000 కోట్లు కేటాయించిన ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన పాపాన పోలేదన్నారు. ఏదో నామ్కే వాస్తే బీసీలకు ఎక్కడో ఒకరికి లక్ష రూపాయల బీసీ బందు ఇచ్చి చేతులు దులుపుకున్నది. గత ప్రభుత్వం లాగా కాకుండా బీసీలను కడుపులో పెట్టి చూసుకోవాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని మేము అభ్యర్థిస్తున్నామనీ ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించి బీసీల కు న్యాయం చేయాలనీ, ఈ ప్రజా ప్రభుత్వంలో బీసీలకు తగు న్యాయం జరుగుతుందని చెప్పి మేము ఆశిస్తున్నాం, బీసీలు ఉత్పత్తి సేవ రంగాల్లో రెక్కాడితే కానీ డొక్కాడని స్థితిలో కొన్ని పేద కుటుంబాలు ఉన్నాయనీ వాటిని ప్రభుత్వం ఆదుకోవాలనీ ప్రకటనలో పేర్కొన్నారు.



## రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి జిల్లాలోని బీబీపేట మండలం రామారెడ్డిపల్లె రోడ్డు గత 10 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని బీబీపేట ఎంపిటిసి కొరివి నీరజ నర్సింలు పత్రిక ప్రకటనలో తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులు పూర్తిగా అద్వాన్నంగా మారాయన్నారు. ఇప్పటికైనా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్యలు జరిపి రోడ్డు మరమ్మత్తు పనులు జరిపించాలని కోరారు. బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తే ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా సులువుగా ఉంటుందని వారు వాపోయారు. ప్రజలు ఆర్టీసీ బస్సులు నడిపే విదంగా ఉంటుందని, నాలుగు కిలోమీటర్ల రోడ్డును రామరెడ్డి పల్లె నుంచి యాడవరం రోడ్డుకు కల్పించాలని కోరారు. టిఆర్ఎస్ పాలనలో ఎంపీటీసీ కొరివి నీరజ ఎన్నోసారి మొరపెట్టుకొని విన్న వించిన పట్టించుకోలేదని వాపోయారు.

# ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**





కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఉపాధి హామీ పథకంపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీలో భాగంగా నీటి నిల్వ కుంటలు, ( రీఛార్జ్ ఫీట్లు)పర్కులేషన్ ట్యాంకులు, కంటూర్ కందకాలు కూలీలతో తవ్వించి భూగర్భ జలాల పెంపునకు దోహదపడాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా మండల స్థాయి అధికారులు చూడాలని కోరారు. గ్రామాల్లో చేపట్టవలసిన పనులను గుర్తించి, జాబ్ కార్డ్ ఉన్న కూలీలకు పనులు కల్పించాలని చెప్పారు. చెరువులలో పూడిక మట్టి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని, పూడిక తీసిన మట్టిని రైతుల పంట పొలాలకు పంపించాలని సూచించారు. గ్రామాల్లో సాగునీటి కాలువలలో కూలీలతో పూడిక తీయించాలని తెలిపారు. కూలీలకు ఉపాధితో పాటు, రైతుల పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందే వీలు కలుగుతుందని చెప్పారు. మండలాల వారిగా ఉపాధి హామీలో జరుగుతున్న పనులు, వస్తున్న కూలీల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ చందర్ నాయక్, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## సీజింగ్ వాహనాలు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలి

- డి.టి.ఓ. శ్రీనివాస్ రెడ్డి



✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎవరైనా ఫైనాన్సర్ వద్ద సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనాలనుకున్నట్లయితే ఫైనాన్సర్ ఆ వాహనాన్ని మీ పేరుపై బదలాయించిన తర్వాతనే అతనికి డబ్బులు చెల్లించాలని అలాగే ఎవరైనా ఫైనాన్స్ కట్టని యెడల అట్టి వాహనాన్ని రవాణా శాఖ వారు చట్ట ప్రకారం ఫైనాన్స్ పేరున బదలాయిస్తారు. కాబట్టి మీరు వాహనాన్ని కొనేటప్పుడు ఆ వాహనం యొక్క ఆర్.సి. ఫైనాన్సర్ పేరుపైన ఉందా లేదా అని పరిశీలించి ఆ తర్వాతనే ఆ వాహనాలను కొనాలని డిటిఓ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# ఘనంగా శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాల ప్రధమ వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాసవి నగర్ లో గల శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాల ప్రధమ వార్షికోత్సవ వేడుకలను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ వేదగిరి విద్యానంద స్వామి వేదభారతి పీఠం బాసర, కామారెడ్డి డిఇఓ రాజు, ఎంఈఓ ఎల్లయ్యలు మాట్లాడుతూ.. పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాఠశాలలో అత్యున్నత విలువలతో కూడిన విద్యాబోధనను అందించడం, విద్యార్థులలో నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## స్నేహితుడి జ్ఞాపకార్ధగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు వారి స్నేహితుడు మీసాల నితిన్ జ్ఞాపకార్ధకంగా ప్రస్తుతం పరీక్షలు రాయపోతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులను అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్, ఉపాధ్యాయులు సాయిలు, శ్రీశైలం, సహేందర్, పూర్వ విద్యార్థులు ఇమ్రాన్, రాకేష్, నవీన్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## తలమడ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రశంసించిన కలెక్టర్



✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

అంతర్జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత విలువను 100 దశాంశ స్థానాల వరకు అనర్గలంగా చదివిన రాజంపేట మండలం తలమడ్ల ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రశంశించారు. తాడ్వాయి మండలము కెజిబివి లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముందు 8 వ తరగతి విద్యార్థిని ఉట్ల ఉశశ్రీ కేవలం 9 సెకనులతో పై విలువను 100 దశాంశ స్థానాలకు చదివి కలెక్టర్ ను ఆశ్చర్యపర్చారు. అలాగే 8వ తరగతి విద్యార్థులు తరుణి, నవిత, రిశిత్ర, అఖిల, విగ్నేష్, శశిధర్ లు 9 వతరగతి విద్యార్థులు సాత్విక్, లిఖితలు పై విలువను వీరిని కలెక్టర్ ప్రశంశించారు. 100 దశాంశ స్థానాలకు చదువగా గణితంలో వాడే ఒక స్థిరరాని పేరు పై ఇది అంతము కొని అనావర్తన దశాంశము. ఇది ఒక కరణీయసంఖ్య దీని విలువ 3.141592... ఇలా అనంతము వరకు దశాంశ స్థానాలు ఉంటాయి. తలవడ్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న దామ్మటి బిక్షపతి గతంలో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే పై విలువను 2000 స్థానాలకు చదివించి "మ్యాథ్స్ జీనియస్ వరల్డ్ రికార్డ్" తెలగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పలు రికార్డులను సాధించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రామస్వామి, ఉపాధ్యాయులు చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ గా పదవి బాధ్యతలు




✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా దవలాపూర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కొంతకాలంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా వెయిటింగ్ లో ఉన్న వీరిని రాష్ట్ర ప్రభుత్వం గురువారం నాడు అదనపు కలెక్టర్ గా కామారెడ్డికి నియమించింది గతంలో ఇక్కడ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పని చేసిన మను చౌదరి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై సిద్దిపేట జిల్లాకు వెళ్లిన విషయం విధితమే.

## జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు



✍ **జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

ఇక్కడ ఇంతవరకు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత ఇంచార్జ్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారినిగా పనిచేశారు. నిర్మల్ జిల్లా గిరిజన అభివృద్ధిగా పనిచేసిన అంబాజీ బదిలీపై ఇక్కడికి వచ్చారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.


# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సిపిఓ రాజారాం,డిఆర్డిఓ చందర్ నాయక్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు.గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని,కమిటీ అధ్యక్షులు మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని,రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని,అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం,తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు.జిల్లాలో అందుబాటు లో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని,సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని,మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని,డి.ఎం.ఎఫ్.టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు.పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని,లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని,అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.






## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా ఎంపికైన గాలి అనిల్ కుమార్ గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్,బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ లను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు లక్కీ డ్రా తీసిన కలెక్టర్



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

కామారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమక్షంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 1వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన లక్కీ డ్రా నిర్వహించారు.ముగ్గురు బాలికలైన పాల్త్య నందిని,కేతావత్ అశ్విని, బాణావత్ సహస్ర,ఇద్దరు బాలురు కారంతోడ్ వరుణ్, దేవసోత్ రుత్విక్ లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన అభివృద్ధి అధికారి జి.రజిత,అధికారులు,ఇద్దరు ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి,లక్ష్మీనారాయణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అక్రమ లే అవుట్ లు ఉండకూడదు

- మిషన్ భగీరథ నీళ్ళు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి
- యాసంగి పంటకు కరెంటు ఇబ్బందులు ఉండొద్దు
- నిబంధనలకు లోబడి ఉంటేనే నూతన అనుమతులు ఇవ్వాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మున్సిపల్ కమిషనర్,ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్,ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అక్రమ లే అవుట్ లు ఉండకూడదని,ఇప్పటి వరకు అనుమతి ఇచ్చిన లే అవుట్ లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే సవరించాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్ళు నియోజకవర్గంలో పట్టణంతో పాటు ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనీ,వేసవి కాలంలో నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.విద్యుత్ అధికారులతో యాసంగి పంటకు కరెంటు ఇబ్బందులు ఉండొద్దనీ అన్నారు. మున్సిపల్ అధికారులు నూతనంగా నిర్మించే భవనాలకు నిబంధనలకు లోబడి ఉంటేనే నూతన అనుమతులు ఇవ్వాలని ఎలాంటి తప్పిదాలు జరిగినా అధికారులే భాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

- ఉపాధ్యాయుడి సస్పెన్షన్



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 14 :**

రాజంపేట మండల పరిధిలో ఆరెపల్లి తండా ప్రాథమిక పాఠశాలను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి ఫిబ్రవరి 18న ఆంధ్రప్రభ కథనానికి స్పందించి ఎమ్మెల్యే వెళ్లిన సమయంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎలాంటి అనుమతి లేకుండా,సెలవు పెట్టకుండా పాఠశాలకు రాలేదు.ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి స్థానిక తండా వాసులు వేతనం చెల్లించి పెట్టుకున్న ఉపాధ్యాయురాలు ఉన్నారు.ఈ విషయమై ఎమ్మెల్యే స్థానిక ఉపాధ్యాయుడు బాలాజీ,ఎంఈఓ రామస్వామి,వివరణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుడు బాలాజీని విద్యాశాఖ జిల్లా అధికారి రాజు సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 3వ తేదీ నుంచి అనుమతి లేకుండా విధులకు రావడం లేదన్నారు.విచారణ జరిపి సదరు ఉపాధ్యాయుడి పై చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తండావాసులు ఆంధ్రప్రభ కు ధన్యవాదాలు తెలిపారు.



## వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది..

- టీఎం చేయు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హుస్సేని ముజీబ్

**జయభేరి, హైదరాబాద్ :**

టీఎన్జీయూస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.యమ్.హుస్సేని (ముజీబ్) గారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి ప్రొఫెసర్ ఆఫ్ న్యూఫ్రాలజీ డాక్టర్. మనీషా సాహె గారిని ఘనంగా సన్మానించుకున్నారు. 2024 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రతి సంవత్సరం పదిమంది పెద్దలను వారి వారి వృత్తిలో సేవ చేస్తూ కార్యనిర్వాహన చేస్తున్నందుకు వారిని గుర్తించి సన్మానించుకోవడం హైదరాబాద్ జిల్లా ఆనవాయితీ అనివార్యాల కారణాల వలన డాక్టర్ మనిషా సహాయ ఆరోజు రానందుకు ఈరోజు ఉపాధ్యక్షులు ఉమర్ఖాన్ చేతుల మీదుగా డాక్టర్ మనిషా సాహెయ్ గారిని సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, డాక్టర్ రాకేష్ సహేయ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వైదీక్ శాస్త్ర, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం, కార్యదర్శి టీ.లక్ష్మి, సభ్యులకు పి.రాజు, డి.వి.కులకర్ణి, ఎస్.అనూప్ కుమార్, శ్రీమతి బి శోభ, ఎస్.మధుసూదన్ మహమ్మద్ నజీర్, శ్రీమతి ఎన్.సురేఖ మరియు శ్రీమతి ఎమ్. అఖిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలో సేవ చేసే వారిని గుర్తించి సత్కరించడం హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అని, గురువారం అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవ సందర్భంగా విచ్చేసిన అతిథులు అందరికీ నమస్సుమాంజలి తెలిపారు.

## గీత కార్మికుల లైసెన్స్ ఇవ్వాలి

- ఎక్సైజ్ సూపర్డెంట్ కు వినతి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

అర్హులైన ప్రతి గీత కార్మికుడికి గీత కార్మిక లైసెన్స్ ఇవ్వాలని జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మిక వృత్తిని నమ్ముకొని చాలా పేద కుటుంబాలు జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. చాలా మంది గౌడ కులస్తులకు గీతా కార్మిక లైసెన్సులు లేవని కావున అర్హులైన వారిని గుర్తించి గీతా కార్మికుల లైసెన్సులు జారీ చేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మొగుళ్ళ రామా గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, సుక్క రవి గౌడ్, సుక్క నవీన్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దని కలెక్టరేట్ ఎదుట ధర్నా

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**




జాతీయ రైతు సంఘాల పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మొదటిసారిగా అధికారంలోకి వచ్చే ముందు విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని చెప్పి దేశ ప్రజలందరూ జన్ ధన్ ఖాతాలు తీయాలని,ఆ ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తానని చెప్పారని, యువతకి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాడని, అవి ఏమీ అమలు చేయకుండానే మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఉవ్విల్లూరుతున్నారన్నారు.అదే విధంగా దేశ రాజధానిలో కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తో 13 నెలల పాటు ఉద్యమిస్తే నరేంద్ర మోడీ రైతు ఉద్యమాలకు దిగివచ్చి రైతుల డిమాండ్ల సాధనకు ఒప్పుకొని ఇప్పుడు దొంగ చాటున పాత చట్టాలను కొనసాగిస్తామని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్స్, రహదారులు, సముద్ర మార్గాలు, రైల్వేలు తదితర ప్రభుత్వ సంస్థలు అమ్మివేశారన్నారు. ఈ దేశ సంపద ఆదానికి,అంబానీకి చెందిన కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు మిగిలింది వ్యవసాయ రంగం ఒకటేనని, దీనిని మనం కాపాడుకోకపోతే వ్యవసాయ రంగం ఈ దేశంలో తీవ్ర సంక్షోభంలో పడే అవకాశం ఉందన్నారు. దాదాపు 250కి పైగా రైతు సంఘాలు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మళ్లీ ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంయుక్త కిసాన్ సంఘం దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 14న కిసాన్ పంచాయితీలు నిర్వహించడం, నిరసన ప్రదర్శనలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. పరమేష్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బాలరాజ్, కార్యదర్శి ప్రకాష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ అంబన్న, జిల్లా నాయకులు కిషోర్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు ముఖేష్, క్రాంతి, లక్ష్మీనారాయణ,రాజు, గోపాల్, సత్యం రెడ్డి, సింగ్, రాజు, దేవేందర్, వెంకట్, పెంటన్న, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్

- జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్
- క్రీడా పోటీల్లో చాంపియన్ గా ఆర్మీడ్ ప్రతిభను కనబరిచారు.


**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**



జిల్లా కేంద్రంలో గల రాజీవ్ గాంధీ స్టేడియంలో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా గురువారం ముగిసాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపీఎస్ మాట్లాడుతూ.. అన్ని క్రీడల్లో హోంగార్డు ఆఫీసర్ నుంచి అధికారుల వరకు మంచి పోటాపోటీ ని ఇస్తూ క్రీడాస్ఫూర్తిని కనబరిచారు అని అన్నారు. ఈ యొక్క క్రీడలు కామారెడ్డి సబ్ డివిజన్, యెల్లారెడ్డి సబ్ డివిజన్, బాన్సువాడ సబ్ డివిజన్, డిపిఓ, ఎ.ఆర్.హెడ్ క్వాటర్స్ గా విభజించి క్రీడలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. హెల్దీ బాడీ ఈక్వల్స్ హెల్దీ మైండ్స్ అనే నానుడి తో జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో పారదర్శకతతో విధులు నిర్వహిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈయొక్క పోలీస్ స్పోర్ట్స్ మీట్ ను ఇంత ఘనంగా నిర్వహించడం లో కృషి చేసిన జిల్లా అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే.నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వరరావు, శ్రీనివాసులు. సత్యానారాయణ, వారి టీంని జిల్లా ఎస్పీ అభినందించారు. క్రీడా పోటీలను నిర్వహించిన పిఈటి లకు, క్రీడలు ఆడేందుకు గ్రౌండ్ ఇచ్చిన శిశుమందిర్ స్కూల్ యజమాన్యం కు, ఇందిరా గాంధీ స్టేడియం అథారిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం క్రీడా పోటీల్లో క్రికెట్లో ఆర్మీడ్ రిజర్వుడు ఫస్ట్ ప్లేస్ సెకండ్ ప్లేస్ కామారెడ్డి సబ్ డివిజన్, వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ ఆర్మీడ్ రిజర్వుడు, సెకండ్ ప్లేస్ డిపిఓ టీమ్, కబడ్డి ఆర్మీడ్ రిజర్వుడు ఫస్ట్ ప్లేస్, సెకండ్ ప్లేస్ డిపిఓ టీమ్, టగ్ ఆఫ్ వార్ లో ఆర్మీడ్ రిజర్వుడు ఫస్ట్ ప్లేస్ సెకండ్ ప్లేస్ కామారెడ్డి సబ్ డివిజన్ ఇతర క్రీడలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ కాజోల్ సింగ్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే.నరసింహారెడ్డి, డిఎస్పిలు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, సత్యానారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్, సీఐలు, ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.



మూవీభేరి



# కల్కి గొప్ప అనుభూతినిస్తుంది

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకులకు గొప్ప అనుభూతినందిస్తుందని అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ ప్రశంసించారు. ఈ సినిమా గురించి తన తాజా బ్లాగ్‌లో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు అమితాబ్. "కల్కి' షూటింగ్‌లో పాల్గొంటున్నా. ఇంటికి వచ్చే సరికి రాత్రి చాలా ఆలస్యమైంది. చిత్రీకరణ దాదాపుగా పూర్తయ్యింది. ప్రేక్షకులకు గొప్ప అనుభూతినందించే చిత్రమవుతుందని నమ్మకం ఉంది. ముందుగా అనుకున్న ప్రకారం మే 9న సినిమా విడుదలవుతుంది' అని అమితాబ్ తన బ్లాగులో పేర్కొన్నారు. అమితాబ్ మాటలతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. మహాభారత కాలంలో మొదలై 2898 వరకు జరిగే కథతో దర్శకుడు నాగ్‌అశ్విన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశాపటానీ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలేర్పడ్డాయి.



# మహేష్ బాబుతో మరోసారి..

మల్టీ టాలెంటెడ్ నటి, గాయని, మాజీ వీజే సోఫీ చౌదరి టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు గురించి ఆసక్తికర వివరాలు వెల్లడించింది. మహేష్ అద్భుతమైన వ్యక్తని ఆయనతో మరోసారి నటించాలని ఉందని ఆమె వెల్లడించింది. 2014లో విడుదలైన వన్ నేనొక్కడినే మూవీలో సోఫీ చౌదరి మహేష్ బాబు సరసన నటించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో ఓ సాంగ్‌లో మహేష్‌తో సోఫీ ఆడిపాడింది. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. మహేష్‌తో పనిచేయడం ఆహ్లాదకరమని ఓ ఇంటర్వ్యూలో సోఫీ చౌదరి తెలిపింది. తాము కలిసి పనిచేసిన రోజులను ఆమె గుర్తుతెచ్చుకున్నారు. మహేష్‌తో కలిసి పనిచేసి పదేండ్లు అవుతున్నా ఇప్పటికీ నిన్నమొన్నలా అనిపిస్తోందని, మహేష్‌తో పనిచేయడం అద్భుతమైన అనుభవమని, మహేష్ సహనటులను ఎంతో గౌరవిస్తారని సోఫీ పేర్కొంది. వన్ మూవీ సాంగ్‌ను లండన్‌లో చిత్రీకరించారని, మహేష్‌తో పాట డైరెక్టర్ సుకుమార్ ఎంతో హుందాగా, సౌమ్యంగా వ్యవహరించేవారని తెలిపింది. వారితో కలిసి పనిచేయడాన్ని తాను ఆస్వాదించానని పేర్కొంది. వారితో భవిష్యత్‌లో ఓ పాత్రలో లేకుంటే పాటలో అయినా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నానని తెలిపింది.

# లేస్.. గుబులేసే...

కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే సౌందర్యం సమంత సొంతం. ఎప్పటికప్పుడు హాట్ లుక్స్‌తో అభిమానులను అలరిస్తూనే ఉంటుంది. శ్వేత వర్ణం లేస్ కోసెట్, ట్రౌజర్‌తో ఇటీవల వారెవ్వా అనిపించేలా ఫొటోకి పోజ్ ఇచ్చింది ఈ బ్యూటీ. ఈ లేస్ డ్రెస్... ఎన్ని గుండెల్ని గుబులేసేలా చేసిందో.. ఏమో!



# రాజమౌళి సలహా పాటిస్తున్నా

సినిమాల ఎంపిక విషయంలో అగ్ర దర్శకుడు రాజమౌళి ఇచ్చిన సలహా తన కెరీర్‌కు ఎంతగానో ఉపయోగపడిందని, ఇప్పుడు మరింత ధైర్యంతో కథల్ని ఎంచుకుంటున్నానని చెప్పింది కథానాయిక అలియాభట్. రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో అలియాభట్ నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా రాజమౌళి తనతో అన్న మాటలు మంత్రశక్తిలా పనిచేశాయని చెప్పింది అలియాభట్. ఆమె మాట్లాడుతూ 'తొలి నుంచి నాకు కథల ఎంపిక విషయంలో కాస్త కన్ఫ్యూజన్ ఉండేది. అనేకసార్లు ఒత్తిడికి లోనైన సందర్భాలున్నాయి.ఆ సమయంలో రాజమౌళి నాతో..'ఏ కథను ఎంచుకున్నా మీ పాత్రను బాగా ప్రేమించండి. అంకితభావంతో శ్రమించండి. అప్పుడు సినిమా ఫలితం ఎలావున్నా మీ నటనను ప్రేక్షకులు మెచ్చుకుంటారు. ప్రేమతో చేసే పనికి మించిన గొప్ప సంతృప్తి ఈ ప్రపంచంలో మరొకటి లేదు' అని చెప్పారు. రాజమౌళిగారి సలహా పాటించిన దగ్గరి నుంచి నేను కథల్ని ఎంచుకునే పద్ధతి మారింది' అని చెప్పింది అలియాభట్. ప్రస్తుతం ఆమె వాసన్ బాలా దర్శకత్వంలో 'జిగ్రా' అనే చిత్రంలో నటిస్తున్నది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com